News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :57 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎస్సీ వర్గీకరణ జీవో రిలీజ్

- రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు: తెలంగాణ మంత్రులు
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్న మంత్రి
- జీవో మొదటి కాపీనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి
- భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం



:సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోను విడుదల చేసి, మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు వారు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో

వివరాలు 2లో..



# భూవివాదాలకు ఇక చెల్లు

- భూ భారతితో అది సాధ్యం
- అమలు బాధ్యత రెవెన్యూ సిబ్బందిదే
- నాటి పాలకులు వారిని దోషులుగా చిత్రీకరించారు.. నాటి ముఖ్యమంత్రి ఎలా దూషించారో చూశారు
- రెవెన్యూశాఖపై సృష్టించిన అపోహల్ని తొలగించుకునేలా పనిచేద్దాం : సీఎం రేవంత్‌రెడ్డి
- పోర్టల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

భూవివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగానే తమ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న తపనతోనే ఈ చట్టాన్ని వారికి అంకితం చేస్తోందన్నారు. భూభారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రాంతంలో వందల ఏళ్ల నుంచి భూమి చుట్టూనే పోరాటాలు జరిగాయి. నాడు కుమురం భీం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరాటం చేసినా.. నిజాంకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేసినా భూమితో వారికున్న అనుబంధం నుంచి పుట్టుకొచ్చినవే. ఆ పోరాటాల నుంచి ఏర్పడిన



రెవెన్యూ చట్టాలు భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ భావించారు. భూమిపై చర్చ ఎప్పుడొచ్చినా బూర్గుల రామకృష్ణారావు దగ్గరి నుంచి

వివరాలు 2లో..

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

- నల్గొండలో హనుమాన్ జయంతి వేడుకలో పాల్గొన్న చికోటి ప్రవీణ్
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కేసు నమోదు
- సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు

వివరాలు 2లో..



## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు... వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- సిబ్బందికి ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- కన్వేయర్ బెల్టు ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వెల్లడి
- సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

వివరాలు 2లో..




## అటవీ సంపదను తెలంగాణ ప్రభుత్వం నాశనం చేస్తోంది

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హర్యానాలో స్పందించిన ప్రధాని మోదీ

- అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందన్న మోదీ
- ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని ఇదే కాంగ్రెస్ పాలన అని ఆగ్రహం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో

వివరాలు 2లో..

## అది పూర్తిగా ప్రభుత్వ భూమే

- కంచగచ్చిబౌలి భూమిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ
- సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పణ



కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిదే నని, అది అటవీ భూమి కాదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టంచేసింది. ఈ భూమి ఎప్పుడూ అటవీ రికార్డుల్లో లేదంది. వివిధ ప్రభుత్వ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ల ద్వారా ఆ భూమిని చదును చేయడం వివాదాస్పదంగా మారడంతో జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును సుమోటోగా విచారించి వెంటనే అక్కడి కార్యకలాపాలపై స్టే విధించడం తోపాటు ఐదు అంశాలకు సమాధానమిస్తూ ఈ నెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. 1.అటవీ భూమిగా చెబుతున్న ప్రాంతంలో చెట్లను కొట్టేయడంతోపాటు ఇతరత్రా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టాల్సిన అత్యవసర

వివరాలు 2లో..

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట...

### చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన
- మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం
- అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో ఏం చేశారో చెప్పాలని నిలదీత



వివరాలు 2లో..

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగింది

- కోఠి కళాశాలలో పరీక్ష రాసిన వారిలో 74 మంది ఎంపికయ్యారన్న ఎమ్మెల్యే
- 25 సెంటర్లలో 10 వేల మంది రాస్తే 69 మంది మాత్రమే ఎంపికయ్యారన్న కౌశిక్ రెడ్డి
- గ్రూప్-1 అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్

వివరాలు 2లో..

గ్రూప్-1 పరీక్షకు సంబంధించి కోఠి కళాశాలలోని 18, 19వ సెంటర్లలో 1,490 మంది పరీక్షకు హాజరుకాగా, 74 మంది ఎంపికయ్యారని... అదేవిధంగా 25 సెంటర్లలో 10 వేల మంది పరీక్ష రాస్తే కేవలం 69 మంది మాత్రమే ఎంపికయ్యారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. 654 మందికి ఒకే విధమైన



# ఏపీ మద్యం కుంభకోణం

## రాజ్ కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లో సిట్ వేట ముమ్మరం



- ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి
- సిట్ విచారణకు పలుమార్లు గైర్హాజరు, ప్రస్తుతం పరారీ
- హైదరాబాద్‌లో కసిరెడ్డి కోసం 10 ప్రత్యేక సిట్ బృందాల గాలింపు
- అరేటా హాస్పిటల్, కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా ఆచూకీ గుర్తించే ప్రయత్నం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గాలింపును తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు హైదరాబాద్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని

వివరాలు 2లో..

## మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిపై చీటింగ్ కేసు

మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదైంది. మల్కాజ్ గిరి MLA మర్రి రాజశేఖర్ రెడ్డిపై యేసుబాబు అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌ను



వివరాలు 2లో..

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

### పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన




వివరాలు 2లో..

- వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో నిరసనలు
- కడప, నెల్లూరు, విజయనగరంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు
- సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ ఉపసంహరించుకోవాలని డిమాండ్
- వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతానికి, స్వయంప్రతిపత్తి హననానికి కుట్ర అని ఆరోపణలు
- దేశవ్యాప్త ఆందోళనల కొనసాగింపుగా ఏపీలోనూ నిరసన కార్యక్రమాలు

# భూవివాదాలకు ఇక చెల్లు

- మొదటి పేజీ తరువాయి

పీవీ నరసింహారావు వరకు చేపట్టిన భూసంస్కరణలే గుర్తుకొస్తాయి. సీలింగ్ చట్టం తీసుకొచ్చి.. జమీందార్లు, జాగీర్దార్ల నుంచి లక్షల ఎకరాలు తీసుకొని పేదలకు ఆత్మగౌరవం తెచ్చేలా పంచింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. దాదాపు 65 ఏళ్లు 69 లక్షల భూకమతాలకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ సిబ్బందే కాపాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉన్నఫళంగా రెవెన్యూ చట్టాలను మార్చాలని పాలకుల మెదడులో కలిగిన ఆలోచనతో ప్రవేశపెట్టిన ధరణి ఒక పీడకలలా మారింది. ఒక తహసీల్దార్‌పైనే పెట్రోల్ పోసి తగలపెట్టే పరిస్థితి వచ్చింది. ధరణితో వచ్చిన మార్పులు ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమయ్యాయి. సిరిసిల్లలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఓ మహిళ తన తాళిబొట్టును లంచంగా ఇచ్చింది. ఈ సమస్యలన్నింటికీ రెవెన్యూ సిబ్బందే కారణమని చెప్పి నాటి పాలకులు వారిని దోషులుగా, దోపిడీదారులుగా చిత్రీకరించారు. గత ప్రభుత్వ హయాంలో చట్టాలను కొందరికే చుట్టాలుగా మార్చి వేల ఎకరాలను కొల్లగొట్టే ప్రయత్నం జరిగింది వాస్తవం కాదా? అందుకే మేం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పాం. పేదలకు చుట్టంగా ఉండాలనే ఈరోజు నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చాం. కోదండరెడ్డి నేతృత్వంలో వివిధ రాష్ట్రాల్లోని చట్టాలపై అధ్యయనం చేయించాం. నిజాం కాలం నుంచి అమలైన చట్టాలనూ పరిశీలించిన తర్వాతే భూ భారతిని తెచ్చాం. రెవెన్యూ అధికారులు ముందుగా నాలుగు పైలట్ మండలాల్లోని గ్రామాలకు వెళ్లి ప్రజల నుంచి సమాచారం సేకరిస్తారు.

**మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు**

ఖమ్మం జిల్లా పాలేరులో లక్ష మందితో బహిరంగ సభ పెట్టి భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేద్దామని మంత్రి పొంగులేటి అన్నారు. కానీ, ఈ చట్టాన్ని ప్రజల్లోకి చేర్చేది రెవెన్యూ సిబ్బంది కాబట్టి వారినే పిలవాలని సూచించా. అందుకే ఈరోజు మీరు ప్రేక్షకులు కాదు.. అతిథులు. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దొంగలుగానో, దోపిడీదారులుగానో చిత్రీకరించదలుచుకోలేదు. అంతటా ఉన్నట్లు రెవెన్యూశాఖలోనూ ఎవరైనా తప్పు చేయొచ్చు. అంతమాత్రాన శాఖను మొత్తం ప్రజల ముందు దోషిగా నిలబెట్టి.. అవమానించేలా మాట్లాడే విధానానికి నేను వ్యతిరేకం. రెవెన్యూశాఖను అప్పటి ముఖ్యమంత్రి శాసనసభ లోపల, బయట ఎలా దూషించారో మీరు చూశారు. అలాంటి వారిని సమాజానికి దూరంగా పెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మీ ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవం. గ్రామాల్లో ప్రజల దగ్గరికెళ్లి రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు తెలుసుకొని భూముల లెక్కలు పక్కాగా రాద్దాం" అని సీఎం అన్నారు.

**ఎసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరిస్తాం: భట్టి**

ఆత్మగౌరవంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల్ని అల్లకల్లోలం చేస్తూ తెచ్చిందే ధరణి చట్టం. భూమికి, మనిషికి విడదీయలేని బంధముంటుంది. దాన్ని అలాగే కొనసాగించాలి. ధరణి చట్టంతో దాన్ని తెంచేందుకు యత్నించారు. రైతుల హక్కుల్ని కొందరు పెత్తందార్ల కాళ్ల దగ్గర తాకట్టు పెట్టేలా నాటి పాలకులు ధరణిని రూపొందించారు. నాడు కాంగ్రెస్ పంచిన 24 లక్షల ఎకరాల భూములకు హక్కుల్లేకుండా చేశారు. సీఎల్పీ నేతగా నేను పాదయాత్ర చేసినప్పుడు ఆ సమస్యల్ని రైతులు చెప్పడంతో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పాం. గతంలో ఓ సామాన్యుడు తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి తగలబెట్టి.. తనను తాను చంపుకునే ప్రయత్నం చేసిననాడే ధరణిని తీసేస్తామన్నాం. ఇది మా ప్రభుత్వమని నమ్మకం కలిగించేలా రెవెన్యూ అధికారులు పనిచేయాలి. ఈరోజు ప్రభుత్వం ఇచ్చిన సందేశాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలి. భూసంస్కరణల ద్వారా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎసైన్డ్ భూముల్ని అప్పగించింది. గత ప్రభుత్వ హయాంలో పాలకులు ఏనాడూ ఎసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయలేదు. ఆ కమిటీలను మేం పునరుద్ధరిస్తాం.

**వందేళ్ల వరకు ఉండేలా: పొంగులేటి**

వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను అర్ధరాత్రి ఒక్క కలం పోటుతో రద్దు చేసిన చరిత్ర నాటి పాలకులది. ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని ఎన్నికల్లో చెప్పాం. అన్నట్లుగానే దాని స్థానంలో రాబోయే వందేళ్ల వరకు ఉండేలా భూ భారతి తెచ్చాం. ఖమ్మం, నారాయణపేట, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో నాలుగు పైలట్ మండలాలను తీసుకున్నాం. రెవెన్యూ యంత్రాంగమంతా గ్రామాల్లోకి వస్తారు. తహసీల్దార్ తన బృందంతో రోజంతా ఉంటారు. జూన్ 30లోపు ఈ నాలుగు మండలాల్లోని సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించాం. తహసీల్దార్లు గ్రామాల్లోకే వచ్చి భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటారు. మొదటి నాలుగు పైలట్ మండలాల్లో వచ్చే డేటాను బట్టి చట్టంలో మార్పులు చేసేందుకూ వెనకాడబోం. పైలట్ మండలాల్లో ప్రభుత్వ భూముల్ని సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

**మనిషికి ఆధార్.. భూమికి భూధార్**

మనిషికి ఆధార్ కార్డులాగే భూమికి భూధార్ తెచ్చాం. ప్రతి కమతానికో నంబరు ఇద్దాం. ప్లాట్లకు సరిహద్దులు నిర్ణయించినప్పుడు.. వ్యవసాయ భూముల్ని పక్కాగా కొలిచి సరిహద్దులు నిర్ణయించడంలో పెద్ద సమస్య ఏముంటుంది? రాబోయే రోజుల్లో భూములకు పక్కాగా హద్దులు నిర్ణయించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూసుకుందాం. కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో రెవెన్యూశాఖపై సృష్టించిన అపోహల్ని తొలగించుకునే బాధ్యత మనందరిది.

**సీఎం రేవంత్‌రెడ్డి**

# అది పూర్తిగా ప్రభుత్వ భూమే

- మొదటి పేజీ తరువాయి

పరిస్థితి ఏమొచ్చింది? 2.రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న అభివృద్ధి కార్యకలాపాలకు పర్యావరణ ప్రభావ మదింపు ధ్రువపత్రం ఉందా? 3.చెట్ల నరికివేతకు అటవీ, ఇతర స్థానిక చట్టాల కింద అవసరమైన అనుమతులు ఉన్నాయా? 4.సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీలో అటవీ ప్రాంతాల గుర్తింపు అంశాలతో సంబంధం లేని అధికారులను ఎందుకు నియమించారు? 5.ఇప్పటివరకు కొట్టేసిన చెట్లను ప్రభుత్వం ఏంచేసింది?అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిర్దేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా అఫిడవిట్ దాఖలుచేసింది.

"అది ఎప్పుడూ అటవీభూమిగా లేదు. పూర్తిగా ప్రభుత్వ భూమి. రెండు దశాబ్దాలుగా న్యాయవివాదం కొనసాగడంతో ఖాళీగా వదిలేయడంతో చెట్లు పెరిగాయి. ప్రభుత్వ కార్యకలాపాల విస్తరణకు ఇది ఉత్తమమైన ప్రాంతం. ఈ భూమిపై వివాదంలేదు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తే పెట్టుబడులను ఆకర్షించి వేగంగా ఉద్యోగాల సృష్టికి వీలవుతుంది. ఈ భూమి ఓపెన్‌గా ఉండటంతోనే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జంతువులు వచ్చిపోతున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీ, ఇదీ కలిపి ఉన్న 2వేల ఎకరాల్లో జంతువులు తిరుగుతుంటాయే తప్ప ఇక్కడ వాటికి ఆవాసం లేదు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాక వాటికి ఇబ్బంది కల్గించకుండా చర్యలు చేపడతాం. ఇక్కడ కొట్టేసిన చెట్లు నిషేధిత విభాగంలోకి రావు. అవసరమైతే వాటికోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి మొక్కలను పెంచుతాం" అని ప్రభుత్వం వివరించింది.

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవు తున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేప ట్టాయి. కడప, నెల్లూరు, విజయనగరం జి ల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిం చి, బిల్లును తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశాయి.కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా

పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కూడా జరిగింది. గత కొద్ది రోజులుగా కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సైతం నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇది ముస్లింల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శిస్తున్నారు. అయితే, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ఈ సవరణలు చేశామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనికి విరుద్ధంగా, ఈ సవరణలు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని నిరసనకారులు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కొనసాగిస్తామని ముస్లిం సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని వారు తేల్చిచెప్పారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి 50 రోజులు పైగా గడిచింది. సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బందికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి వెంటిలేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఐదు ఎస్కలేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. తవ్విన మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తరలిస్తున్నారు. సొరంగం వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, సహాయక బృందాలు నిర్విరామంగా సేవలు అందిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాయని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.సొరంగం లోపలి నుంచి మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. డీ-వాటరింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతోందని అన్నారు. సహాయక బృందాల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జీవో రిలీజ్

- మొదటి పేజీ తరువాయి

అన్ని పార్టీల వారు మాట్లాడారని, కానీ ఏ ఒక్క పార్టీ కూడా దీనిని ముందుకు తీసుకువెళ్లలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఈ రోజు నుంచి అమల్లోకి వస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని ఆకాంక్షించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

కొన్ని వేల విజ్ఞప్తులను స్వీకరించి వాటిని అధ్యయనం చేశామని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిపై చీటింగ్ కేసు

- మొదటి పేజీ తరువాయి

రూ.20 లక్షలకు మోసం చేశారని మర్రి రాజశేఖర్‌పై పోలీసులకు యేసు బాబు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ద్వారా మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న అరుంధతి హాస్పిటల్‌కు 40 మంది సిబ్బందిని కేటాయించారు. మొత్తం రూ.50 లక్షలు ఇచ్చేందుకు రాజశేఖర్ రెడ్డి ఒప్పుకున్నారు.పలు దఫాలుగా రూ.30 లక్షలను రాజశేఖర్ రెడ్డి చెల్లించారు. మిగిలిన డబ్బులు ఇవ్వాలని అడిగితే మల్లారెడ్డి అల్లుడు స్పందించలేదు. దీంతో..

-డబ్బులు ఇవ్వడం లేదని పోలీసులను యేసుబాబు ఆశ్రయించాడు. రాజశేఖర్ రెడ్డిపై %దీచీూ% చట్టం ప్రకారం చీటింగ్ కేసు నమోదైంది. పేట్ బషీరాబాద్ పీఎస్‌లో 316/2,318(4) సెక్షన్ల కింద %ఖీ×=% ఫైల్ అయింది. కేసులో నేరం రుజువైతే 5 ఏళ్లు శిక్ష విధించే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎమ్మెల్యేగా మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి గెలిచారు.

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

బీజేపీ నాయకుడు చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేశారు. నల్గొండ పోలీసులు ఆయనను విచారణకు పిలిచే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో స్థానిక బీజేపీ నేతలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో చికోటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. చికోటి ప్రవీణ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంపై స్థానిక బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ మద్యం కుంభకోణం

- మొదటి పేజీ తరువాయి

పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కసిరెడ్డికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాల్లో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డి పాత్ర కీలకమని సిట్ అధికారులు ముందునుంచీ భావిస్తున్నారు. ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కుంభకోణం వెనుక ఉన్న మరింత మంది కీలక వ్యక్తుల వివరాలు రాబట్టాలంటే కసిరెడ్డి విచారణ అత్యంత ముఖ్యమని దర్యాప్తు అధికారులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.హైదరాబాద్‌లో మొత్తం 10 ప్రత్యేక సిట్ బృందాలు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. రాజ్ కసిరెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా అధికారులు ఏకకాలంలో సోదాలు చేపడుతున్నారు. ఒకటి రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డి లభ్యమైతే ఈ కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించవచ్చని, మరిన్ని వివరాలు బయటకు వస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి దొరికితే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. రాజ్ కసిరెడ్డి... ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు బంధువు అని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించారు.

### ఆ ఒక్కసారి నేను మోసపోయాను...

## నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది

అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. గోశాలలో గోవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. "గోశాలలో పశువులు చనిపోయాయంట... ఆయన (భూమన) బాధపడుతున్నాడంట! దేవుళ్లపై దాడులు చేసిన మీకు (వైసీపీ నేతలు)... ఈ రోజున వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి వచ్చిందంటే నాకు అర్థం కావడంలేదు. మీరు ఏనాడూ వెంకటేశ్వరస్వామికి సంప్రదాయాలు పాటించిన వాళ్లు కాదు. వెంకటేశ్వరస్వామి మా ఇంటి ఇలవేల్పు. ఆయనకు అపవిత్రత కలిగించే చర్యలకు పాల్పడినప్పుడు బాధ కలుగుతుంది. అలాంటి మీరు... ఇవాళేదో జరగరానిది జరిగిపోయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇలాంటి కపట నాటకాలు ఇకనైనా కట్టిపెట్టండి. ఒకసారి నేను కూడా మోసపోయాను. గొడ్డలి పోటును గుండెపోటుగా నమ్మి ఆ రోజు మోసపోయాను. మీరొక్క విషయం గుర్తుపెట్టుకోవాలి... నేను గనుక అనలైజ్ చేసి కరెక్ట్ గా అర్థం చేసుకుని ఆ రోజే దోషులను అరెస్ట్ చేసుంటే ఏమై ఉండేదో! ఆ ఒక్క చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే అవతలి వారు చేసే కుట్రలను ప్రజాచైతన్యం ద్వారా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే మళ్లీ నష్టం జరిగే అవకాశం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు.

## ఏపీలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ

కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ స్పోర్ట్స్ సిటీపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.ఇక, రాజధాని అమరావతి గురించి కూడా మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని వెల్లడించారు. రాజధానిలో 3 వేల మంది కార్మికులు, 500 యంత్రాలు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి 15 వేల మంది కార్మికులు పనుల్లో పాల్గొంటారని వివరించారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

## అటవీ సంపదను తెలంగాణ ప్రభుత్వం నాశనం చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.

## గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగింది

- మొదటి పేజీ తరువాయి

మార్కులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.పరీక్ష నిర్వహణలో పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్లు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. ఒక కాంగ్రెస్ నాయకుడి కోడలికి ఎస్టీ విభాగంలో మొదటి ర్యాంకు వచ్చిందని, ఆమె కోఠి కళాశాలలోనే పరీక్ష రాశారని గుర్తు చేశారు.ఉర్దూలో పరీక్ష రాసిన 9 మందిలో ఏడుగురు ఎంపికయ్యారని, టాప్ 100లో ఉర్దూ మీడియం అభ్యర్థులు ముగ్గురు ఉన్నారని వెల్లడించారు. అయితే, 8 వేల మంది తెలుగులో పరీక్ష రాస్తే కేవలం 60 మంది మాత్రమే ఎంపికయ్యారని, టాప్ 100లో నలుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. గ్రూప్-1 అంశంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేపర్ లీకైతే పరీక్షను రద్దు చేశామని, కాంగ్రెస్ నాయకులు ఎందుకు రద్దు చేయడం లేదని నిలదీశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామస్వామి



**ఏప్రిల్ 14 ( సి కె న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం జరుపుకోవడం జరిగింది కొలుపుల రామమస్వామి మాట్లాడుతూ డా" అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఇద్దరికీ ఒక ముఖ్యమైన ప్రత్యేక స్థానం ఉంది 1891లో మహాత్మ జ్యోతిరావు పూలే చనిపోవడం అదే సంవత్సరం బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించడం సమాజానికి ఈ విధంగా మహానుభావులు వస్తున్నారు అందులో బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొని మహర్ చెరువులో ఉద్యమం ద్వారా నీళ్లను ముట్టుకోవడం దళిత వర్గాలకు ఆశాజ్యోతి గా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు మార్గదర్శకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేసి మన భారతదేశానికి రాజ్యాంగ నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి ఈరోజు మెడలో దండ వేసి ఫోటో దిగడం కాదు అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపించండి పై యువతకు మార్గం మార్గదర్శకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని యువతకు పిలుపునివ్వడం జరిగింది. జై భీమ్

ఇందులో పాల్గొన్నవారు కొలుపుల రామస్వామి ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు బక్క సాయి బాబా కోశాధికారి నీళ్ల రాములు ఉపాధ్యక్షులు. కోన్మండ శంకర్ సలహాదారులు బొల్లారం ప్రభు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం :** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి మరువలేనిదని పేర్కొంటూ.. ఘన నివాళులు అర్పించారు.

లి అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ప్రజా చైతన్య బాటను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ప్రారంభించారు.

ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో.. కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు మలీ దు వెంకటేశ్వర్లు, మందడపు మనోహర్, నిరంజన్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ బాధ్యులు లింగాల రవికుమార్, ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మందడపు నాగేశ్వరరావు, కమతం రామకృష్ణ, బోడా వెంకన్న, పాపా నాయక్, గౌస్, యువజన కాంగ్రెస్ నేతలు కాస్తాల క్రాంతి కుమార్, బానోత్ కిరణ్ కుమార్, శ్రీ కళా రెడ్డి, కమతం రామకృష్ణ, మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు, చారి, మాజిద్, భవాని, కాంపాటి వెంకన్న, సీహెచ్.విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, బత్తిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**శివాజీ మహారాజ్ గురించి చాలా మంది గొప్పగా చెప్పారు ఆయన చరిత్రను కూడా వెలుగులో తీసుకొచ్చి ఈనాటి పౌరులకు ఆయన వీర గాధలు ఆయన హిందుత్వాన్ని పెంపొందించి భారతీయుల స్త్రీలను గౌరవించిన తీరు పరమతాన్ని గౌరవించుకుంటూ మన మతాన్ని వెలుగులో తీసుకొచ్చి మన మతాన్ని ఎవరైనా కించపరిస్తే అనుగదొక్కినటువంటి నాయకుడు ఆ శివాజీ మహారాజ్ గారు 1630 ఫిబ్రవరి 19 మహారాష్ట్రలో జన్మించినటువంటి వీర శివాజీ తల్లి స్ఫూర్తిగా తల్లి చిన్నప్పటినుంచే ఉగ్గుపాలతోటి వీరత్వాన్ని ఒకవైపు హిందుత్వాలు ఒకవైపు దైవభక్తి ఒక వైపు మూడు గెలుచుకొని ఏదైతే అప్పటి మొగలు సామ్రాజ్యం నటువంటి మొగలాయిలను ఏ రకంగా గడగడలాడించాలని ఉగ్గుపాలతో నేర్పి శివాజీ గారిని ఒక ఆయుధంగా తయారు చేసినటువంటి శివాజీ గారు నిజంగా కూడా 300 యుద్ధాలు చేసిన వీరుడు అంటే ఆయన చూస్తుంటే నిజంగా ఒక్కొక్కసారి అనిపిస్తది అంతటి మహారాజు మల్ల మనకు కనిపిస్తాడా చరిత్రలకు ఎక్కినటువంటి వీరుడు హిందూ ధర్మాన్ని కాపాడి హిందూ మనోభావాలు దెబ్బతింటే ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాకుండా ఆనాటి కాలంలో తక్కువ సైన్యంతోటే మొగలిరేకులు లక్షమందున్న ఎక్కడ కూడా అధైర్య పడకుండా యుద్ధాలు చేసి భారతదేశంలో మహిళలు గడగడలా అనేటటువంటి వీర యోధుడు చత్రపతి శివాజీ గారు శ్రీలం గౌరవించే సాంస్కృతి నేర్పి ఎవరైనా స్త్రీల చలబడితే వాళ్ళని ఎక్కడికి అక్కడ దేశంలో స్త్రీల ఆత్మ గౌరవాన్ని పెంచినటువంటి వీర శివాజీ గారు నిజంగా అలాంటి చరిత్ర మన యువతరానికి మన యువకులకు ఇయ్యాల తెలియజేస్తే ఆయన ఆదర్శంగా తీసుకొని ఆయన అంత కాకుండా మన గ్రామంలో మనం మన ప్రవర్తన మన హిందూ సాంప్రదాయాన్ని మన హిందూ ధర్మాన్ని పరమతాన్ని గౌరవించుకుంటూ మన మతాన్ని ఎక్కడ కూడా తగ్గకుండా చూడాల్సిన బాధ్యత ఈనాటి యువత పైన ఉంది మరి ఆనాడు శివాజీ గారు పరిపాలన రాజనీతి ఆయన మంత్రి మండల్ లో అందరికీ సమానంగా అకౌంటు వంటి ముస్లిములు గాని ఇంకా ఈ పరమతలో కూడా మంత్రివర్గంలో ఆయన పాలన దక్షిణలో ప్రజల కోసం ప్రభువు అనే విధంగా పరిపాలన చేసినటువంటి వీర యోధుడు ఆయన స్ఫూర్తిగా చేసుకొని ఈనాటి ప్రభుత్వాలు ఆ రకంగా పరిపాలన చేస్తే అది ప్రజల కోసం పరిపాలనైతలు కాబట్టి ఇయాల యుద్ధంలో కాదు ప్రజల రక్షణ కోసం ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసినటువంటి పోరాటం ఈనాటి ప్రభుత్వాలకు ఒక స్ఫూర్తిగా ఉంటది ఈనాటి యువతకు ఒక ఆదర్శంగా ఉంటుంది ఆ మాతృమూర్తిని చూసినప్పుడు మేము ఎందుకు మా ధర్మాన్ని పాటించొద్దు మేమెందుకు మార్గంలో పయని వద్దని చెప్పి ఆ మాతృమూర్తిని చూసినప్పుడు కాబట్టి ఎలా ప్రతి గ్రామంలో నిన్న చక్కగా హనుమాన్ జయంతి గాని శివాజీ స్ఫూర్తిగారి ఇంకా భారతదేశంలో హిందూ సాంప్రదాయాన్ని రక్షిస్తున్నటువంటి ప్రతి ఒక్కరిని మనం గౌరవించుకుంటూ మన సాంప్రదాయాలు మనం కాపాడుకుంటూ ఎన్నో ధర్మాలు ప్రపంచంలో కెల్లా మంచి ఆదర్శమైన ధర్మాలు పరమ దాన్ని ప్రేమించమని చెప్తున్నాయి పక్కోడికి సహాయం చేయమంటున్నాయి అందర్నీ కలుపుకొని నిజంగా కూడా మనం హిందువులుగా పుట్టడం చాలా సంతోషం భారతదేశ ప్రజలు మెచ్చే రీతిలో ఆయన 1630 లో పుట్టినటువంటి ఆ వీర శివాజీ 50 సంవత్సరాలు అలుపెరుగని పోరాటంతోటి హిందూ ధర్మాన్ని కాపాడి శివపార్వతులను పూజించే ఆ శివాజీకి చరిత్ర ఎక్కుతుంది ఆనాటి పార్వతి దేవి గారు శ్రీశైలంలో ఉన్నటువంటి ఆయన చేతిలో ఉన్నటువంటి చరిత్ర చెప్తుంది మరి అలాంటి వీర యోధుని చరిత్ర గ్రామ గ్రామాలు ఉండాలి నిజంగా ఆత్మకు భవాని ఉత్సవాలు చేసిన వేదిక మీద అఖిలపక్షం ఉండి ఆత్మకూరు అంటే ఐక్యతకు మార్పు చేస్తారు కాబట్టి ఈ రకంగా ఆత్మకూరు కూడా అన్ని విధాల అభివృద్ధిలో ముందుకు పోతుంది కాబట్టి నిజంగా చాలా సంతోషం నేను మొన్న వినాయకుడి నిమజ్జలకు వచ్చినప్పుడు ఇక్కడ ఓల్డ్ సిటీ ఓల్డ్ సిటీ కాదు అని చెప్పి ఈ రోజు నుంచే నామకరణ చేసుకుంటే నేత యూత్ గాని శివాజీ యూత్ గాని ఎలా ఆత్మకు పట్టణానికి మంచి పేరు తెస్తారు కాబట్టి మీకు ప్రభుత్వ పరంగా గాని మీ యూత్ కు సంబంధించినటువంటి ఇప్పుడే పెద్దలు సంబంధించి ఇలా కరెంటు సంబంధించి మన గ్రామం కోసం ఏం చేస్తున్నాం మన మండలం కోసమే ఏం చేస్తున్నాం మన రాష్ట్రం కోసం ఏం చేస్తున్నాం ముఖ్యంగా మనల్ని కనిపించిన తల్లిదండ్రులకు ఏ రకంగా పేరు చేస్తున్నామో ఆలోచన చేసి మహా నాయకుడిని ఆ వీర యోధుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలి ఇలాంటి విగ్రహాలు మనం నెలకొల్పి ఆయన చరిత్రను ప్రజలు చెప్పినప్పుడే ఇయాల యువత కూడా పక్కదాన పట్టకుండా ముందుకు పోతుంది కాబట్టి యువత ఆలోచన చేయాలి సెల్ ఫోన్ ఉంటుంది మరి దాని వల్లే ఇయాల యువత కూడా ఆ స్థాయిలో ఎదగలేకపోతున్నారు కాబట్టి ఇప్పటికైనా అలాంటి వీర యోధుని అలాంటి హిందూ పరిరక్షణ ధర్మాన్ని కాపాడిన వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని యువత కొంతమంది వైపు పోవాల్సిందిగా ఈ ఆత్మకూరు అంటే నిజంగా ఎనిమిది మండల్లో నాకు చానా ఆదర్శంగా ఉన్న మండలంగా ఐక్యతకు మారుపేరుగా ఎలక్షన్లు వచ్చినప్పుడే రాజకీయాలు వచ్చినప్పుడు ఎవరి జెండాలు పట్టుకొని ఇలాంటి కార్యక్రమాలు ఈ ఆత్మ కూడా అభివృద్ధి విషయంలో నిజంగా చాలా చక్కగా ముందుకు పోతున్నటువంటి మీ అందరికీ స్టార్ట్ చేసి ఒక నెల రెండు నెలలు కంప్లీట్ చేసి మిగిలిన రోడ్లు కూడా పూర్తి చేస్తా ఆత్మకూర్ణ ఆదర్శమైన మండలముగా తీర్చిదిద్దా అని చెప్పి మీ అందరికీ మరొక్కసారి పేరుపైన ధన్యవాదాలు సరే అది కూడా చిత్రాలు వచ్చింది అది తెలుగులో వచ్చిందనుకుంటా అలాంటి సినిమాను గ్రామాలలో మనం చూస్తే నిజంగా కూడా కనీసం లేకపోతే దొంగ చాటున మాట వేసి శంభాజీని కట్టేస్తే కూడా ఎక్కడ కూడా తగ్గలే నా హిందూ ధర్మం కోసం నేను ప్రాణాలు ఇస్తే తప్ప నీకు సంపాది శివాజీ కొడుకు మరి ఆయన రక్తమే వచ్చింది కదా చర్మం వలసిన నేను నా హిందూ మతం మీ ముస్లిం మతం స్వీకరించాలి మన యువకులకు ఆదర్శం కావాలి కొంతమైనా మార్పు మొదలైంది కాబట్టి అలాంటి సినిమాలను మనం ఎంకరేజ్ చేసి ఆ వీర యోధులకు చరిత్రను ప్రజలకు తెలిసినప్పుడు యువత కొంతమంది హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం కాబట్టి నిజంగా కూడా శివాజీ యూత్ అభివృద్ధి ధన్యవాదాలు జై శివాజీ

## బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 14,**అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు తో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహానీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ అన్నారు. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపర్డెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పరి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ష రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర

● కాంగ్రెస్ పార్టీ చేగుంట మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి, తెలుగు మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో



**ఏప్రిల్ 14 (సీ కే న్యూస్)చేగుంట :**
రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని చిన్న శివునూర్ నుండి పెద్ద శివునూర్ గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేప్పటి ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల్ జనరల్ సెక్రెటరీ, కొండి శ్రీనివాస్, ఎండి ముజామిల్, ఓబిసి అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ట్రెజర్ బాల్ రెడ్డి, దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ ఉద్దీన్, ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు బొయిని శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్, పెద్ద శివనూర్, గ్రామ అధ్యక్షుడు నాగరాజు,చిన్న శివనూర్ గ్రామ అధ్యక్షులు ప్రతాప్ గౌడ్, మోదం నాగరాజ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు నవీన్,శ్రీనివాస్,సురేష్, ప్రసాద్,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా రుద్రంపూర్ లో సోమవారం భారతరత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని, ముందుగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియా లోన గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సింగరేణి ఎస్సి, ఎస్టి అసోసియేషన్ లైసన్ ఆఫీసర్స్, అసోసియేషన్ సభ్యులు, పెద్ద మొత్తంలో హాజరైన అంబేద్కర్ అభిమానులు పూలమాలలతో అలంకరించారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

అనంతరం రుద్రంపూర్ మార్కెట్ ఏరియా నందు సెంట్రల్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా కేక్ కట్ చేసి అందరికీ భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... ఈ సందర్భంగా వేదికలో ముందుగా మాట్లాడిన వక్తలను ప్రసంగించారు. భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ ముందుచూపు తో రచించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ మనం పాటిస్తున్నమంటే, ఇదే ఆయన గొప్పతనం అని కీర్తించారు. ప్రపంచం లోనే అగ్ర నాయకులు కూడా బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ స్మరించుకుని వారిని స్ఫూర్తి గా తీసుకోవడం జరిగిందని అన్నారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేసే విధంగా అందరం సమానత్వం పాటిస్తూ కలసి కట్టుగా నడుచుకుందామని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.
అనంతరం భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ వ్యాస రచనలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్.టి లైసన్ ఆఫీసర్ బి.రామదాసు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, ఎస్ ఓ టు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఇన్చార్జి (సివిల్) పి. అచ్యుత రామయ్య, ఎస్సి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.వెంకట స్వామి, ఎస్టి అసోసియేషన్ సెక్రటరీ వి.హీరాలాల్, ఎస్.టి. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, ఎస్.సి, ఎస్.టి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రెటరీ ఆర్.సురేష్, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్య నారాయణ, ఇన్చార్జి క్వాలిటీ మదన్మోహన్, ఎంవిటీసీ మేనేజర్ జి లక్ష్మణ్, మేనేజర్ జికేఓసి మురళి, ఇంచార్జ్ ఆర్ సి హెచ్ పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ ఎం. మురళి, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, అధికారులు బి శంకర్, లింగ, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అంబటి మౌనిక వ్యవహరించారు వందన సమర్పణ ధారా కావ్య చేశారు, సేవ కొ ఆర్డినేటర్ సాగర్, అంబేద్కర్ విగ్రహ ఫౌండర్ గుడెల్లి యాకయ్య, సరిగంటి శ్రీనివాస్, గోడ రమేష్, యూసఫ్, సేవా సెక్రెటరీ వై. అనిత,ఇతర అధికారులు, కార్మిక నాయకులు మరియు అధిక సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి.

- సింగరేణి భవన్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో సీఎండీ ఎన్.బలరామ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 14,**భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీ ఎం డీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు.
స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించి ప్రసగించారు. ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి శ్రీ బోడ భద్రు మాట్లాడారు. కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు అంగన్వాడి కేంద్రంలో



**ఏప్రిల్, 14 (సి కె న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ పొలంపల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్, మమత ఆధ్వర్యంలో రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుక నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి అంగన్వాడి కేంద్రంలో పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు, అంగన్వాడి టీచర్, ఆయమ్మ, చిన్నారులు,

# భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ BR అంబేద్కర్ జయంతి సందర్భంగా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.
వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడు..

అన్నారుగూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు..

**తల్లాడ ఏప్రిల్ 14 (సి కె న్యూస్ :ప్రతినిధి విజయ్**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని అన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొర్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, విసన్నపల్లి శ్రీను, గొర్ల మల్లయ్య, పంచాయతీ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పియస్ ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో

**- ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు**




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
సామజిక న్యాయం అంటే సమాన పంపిణి నే అని సూచించిన మహనీయ అంబేద్కర్ మార్గం లోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం
- భవిష్యత్ లో సబ్బండ వర్గాల సమస్యల సాధనకై ముందుకు సాగుదాం
పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఓసీ, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు.ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.సామాజిక రుగ్మతలకు, మూఢ విశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి ఆధునికత దిశగా సంస్కరణలు, శాసన బద్ధం చేయనీయకుండా ఎదురైన వ్యతిరేకతకు నిరసనగా మహిళ హొందుకోడ్ బిల్లు కోసం ఆయన కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలిగారని చెప్పారు.

అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు.అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అంటే సమాన పంపిణి అనే సూత్రంతోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి ఎస్సీలలో ని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం సమాన అవకాశాలు అందడం కోసం సమాజం లోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తో ఎస్సీ వర్గీకరణ చట్టం సాధించామని అన్నారు.మహనీయ అంబేద్కర్ గారి జయంతి రోజే ఎస్సీ వర్గీకరణ జీవో రావడం దళిత వర్గాల్లో వెలుగులు ప్రసాదించే రోజు గా భావిస్తున్నామని అన్నారు. భవిష్యత్ లో కూడా సమాజం లోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై డా,, బీ ఆర్ అంబేద్కర్ మార్గం లో పోరాడుతామని అన్నారు.
ఈ కార్యక్రమం లో
ఎమ్మార్పియస్, ఓసీ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు
ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,
మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,
బోడ స్వామి మాల,గట్టు రాములు మాదిగ, రంగా స్వామి గౌడ్, గట్టు శంకర్ మాదిగ,యం డీ శానూర్,గట్టు శేఖర్ మాదిగ,, రమణ రెడ్డి, మంద చంద్రయ్య మాదిగ,శ్రీనివాస చారి, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్,భట్టు సైదులు మాదిగ, కందుల మల్లేష్ మాదిగ, సుంచు స్వామి మాదిగ,ఇంద్రపల్లి కళ్యాణ్ బైండ్ల,సూరరం మహేష్ మాదిగ,జర్నలిస్ట్ లు దబ్బేటి దయానంద్ గౌడ్, ఎలిమినేటి నగేష్,చెరుకు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దడిపల్లి వెంకన్న,మందుల శ్రీధర్ మాదిగ, జామ కరుణాకర్ మాదిగ, వరికిప్పల కృష్ణ మాదిగ, వనం రవి, కదిరే ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కుడ్ పల్లి గ్రామంలో.

**సి కె న్యూస్ :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మరియు 134వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆర్డీవో శేఖర్ రెడ్డి ఏసీబీ మధుసూదన్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై యుగంధర్ పాల్గొని.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా 134వ జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహించినారు. విగ్రహ ఆవిష్కరణ లోమాజీ సర్పంచ్ మీసాల శేఖర్ మాజీ సర్పంచ్ ముత్యాలు మీసాల మధు మహిపాల్ మధుబాబు గంధ మల్ల శ్రీను శ్రీరామ ట్రేడర్స్ నరేష్ మైపాల్ ప్రవీణ్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన వారు గూడూరు రామిరెడ్డి మీసాల నరేష్ నవీను లింగస్వామి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు సహకరించినారు , ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్. అధ్యక్షతన అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథి తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఎస్సీ లా ఏ బి సి డి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారి సత్యనారాయణ బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మేడి సాగర్ గజ్జల మధు బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య బిజెపి నాయకులు గడ్డం స్వామి దేవరపల్లి గణేష్ రెడ్డి డాక్టర్ రాజు పరకాల రాంబాబు ఎలిమినేటి రమేష్ బీజేవైఎం నాయకులు బండారు సాయి బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**భద్రాచలం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు
అనంతరం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ స్వతంత్రం అందాలన్న లక్ష్యంతో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆమె అన్నారు. ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే నేడు ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు దక్కుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. భారతదేశంలో పుట్టిన ప్రజలందరూ సమానమేనని అన్ని కులాలు, మతాలకు సమాన హక్కులు కావాలని లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే కొంతమంది ఆరాధ్యంగాన్ని మార్చాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ కుల మతాలకు అతీతంగా మనుషులందరినీ ఏకం చేయటమే అంబేద్కర్కి ఇచ్చే నిజమైన నివాళి అని పూజల లక్ష్మి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధర్మసాగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





**సీకే న్యూస్ ఏప్రిల్ 14 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐసీసీ, పిసిసి, స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్ ,జై సంవిదాన్ కార్యక్రమాన్ని ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పిసిసి సభ్యులు గంగారపు అమృత రావు, బ్లాక్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఇంచార్జ్ మంచాల ఎల్లన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు జాలిగా దుర్గయ్య అంబేద్కర్ చిత్రపటం వద్ద టెంకాయను పగలకొట్టినారు. ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రప్రసాద్ జాతీయ పతకాన్ని ఎగురావేశారు. అందరు నాయకులు ప్రతిజ్ఞ చేసి అన్ని గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తల ను ఉద్దేశించి పి సి సి సభ్యులు గంగారపు అమృతరావు, కోఆర్డినేటర్ మంచాల ఎల్లన్న, మండల పార్టీ అధ్యక్షులు గుట్టపు ప్రసాద్ మాట్లాడుతూ , బిజెపి ప్రభుత్వం గాంధీ ని, అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారు. బిజెపి ఆలోచనలు మనం పరిశీలించి నట్లయితే వారి ఆలోచనలు ఒకే ఓటు, ఒకే దేశం అను నినాదం మనకు పెనుముప్పు తెచ్చి భారతదేశాన్ని ముక్కలు చేస్తున్నదని , మొన్న పార్లమెంటులో జై భీమ్ అన్న నినాదాన్ని పలికిన ఎంపీ నీ అవమానిస్తూ అమిత్ షా జై శ్రీరామ్ మనండి అని అవమానపరిచిన మాటలతో వీక్లీ చేష్టలు చేస్తూ భారత రాజ్యాంగం విలువలను మట్టిలో కలుపుతూ ఇతర దేశాల తీరు అధ్యక్ష పదవి భారతదేశంలో మొదలు ప్రారంభించాలనుకుని పార్లమెంటులో భారత దేశ ప్రజలందరినీ అవమానించినట్లు అమిత్ షా మాటలు కనబడినవి భారతదేశ ప్రజలు బిజెపి వాళ్లను తిప్పి కొట్టాలని అందరూ ఏకమై ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ కులాలు కలిసి జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అనేటువంటి ఒకే ఆలోచనతో ఉండి ,మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు, కోఆర్డినేటర్ మంచాల ఎల్లన్న, వరంగల్ మార్కెట్ ఏనుమాముల డైరెక్టర్ బొడ్డు ప్రదీప్, మాజీ పిఏస్ సిఏస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, వెంకట్ రెడ్డి, చిలుక విన్ను, పాషా, మండల సమన్వయ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- కేంద్రం కుట్రను తిప్పికొడదాం
- రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, జడ్పీ సెంటర్ కార్యక్రమాల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి అయిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, జిల్లా పరిషత్ సెంటర్ లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.

ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..

దశాబ్దాలుగా.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్సే కృషి చేస్తోంది. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారు. రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి చిన్నచూపుతో వ్యవహరించారు.

ఇంకా.. ఎన్ని ఆర్టికళ్లు మారుస్తారు..?

ఇప్పటికే ఆర్టికల్ 83, 85, 172, 174 మార్చారు. ఆర్టికల్ 356 కూడా మార్చేసి.. పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. గొప్ప ప్రజాస్వామ్యం, గణతంత్ర, లౌకిక రాజ్యంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు.. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో ముమ్మరంగా పోరాడుదాం అన్నారు.

ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుచ్చకాయల వీరభద్రరావు, శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు హారికా నాయుడు, సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, సయ్యద్ గౌస్,, నాయకులు ప్రతిభా రెడ్డి, చంద్రిక, ఆళ్ల రామకృష్ణారెడ్డి, భోజెడ్ల రామ్మోహన్, బొబ్బూరి నరేందర్, మాజీద్, రమాదేవి, ఉమర్, అవాజ్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

- భారతదేశ ప్రజలందరూ కుల మత ప్రాంత వర్గ ,వర్ణ ,లింగ బేధాలు లేకుండా అందరూ సమానంగా ఎదగడానికి కావలసిన అన్ని అవకాశాలు కల్పించారు
- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ .
- ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ



**సీకే న్యూస్ ఏప్రిల్ 14 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ధర్మ సాగర్ మండల కేంద్రంలో బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ.

భీం రామ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లో మహుఅన్నఊరిలో రాంజీ మాలోజీ సాకుపాల్ , భీమా భాయ్ దంపతులకు జన్మించారు. అసలు పేరు భీమారావు రాంజీ అంబావాడేకర్. మహర్ కులానికి చెందినవారు అతని తండ్రి బ్రిటిష్ ఇండియా ఆర్మీలో సుబేదార్ గా పనిచేసేవారు. 1907లో మెట్రూక్యులేషన్ పాసైన అంబేద్కర్ ముంబైలోని ఎల్ఫిన్ స్టోన్ కళాశాల చేరి. అది సాధించిన మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందారు. బరోడా మహారాజు షాయజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయలు విద్యార్థి వేతనంతో 1912లో బి ఏ. పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. పట్టబద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కానీ పై చదువులు చదవాలన్న పట్టుదల వల్ల ఉద్యోగం చేయలేదు.

రాజ్యాంగ రచన: రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించి అంబేద్కర్ 60 పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారు దేశంలో ఈ కొత్త చట్టం వచ్చిన ప్రభావితం అయ్యేలా కోట్లలో ఉంటారు. అందువల్ల సమస్య వచ్చాక చట్టాలను మార్చు కోవడం కంటే రాగల సమస్యల ముందే ఊహించి నివారనోపాయలు కూడా పొందుపరచడం తప్పనిసరి దానికోసం అప్పటికే ప్రజాస్వామ్యం అమల్లో ఉన్న దేశాల్లో రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ఆయా దేశాలు ఎదుర్కొన్న సమస్యను వాటి పరిష్కారాలను అధ్యయనం చేసి మన దేశ పరిస్థితులను తగినట్టుగా భారత రాజ్యాంగం తీర్చిదిద్దారు దేశంలో పటిష్టమైన వ్యవస్థల్ని నిర్మించేలా రాజ్యాంగంలో నిర్దేశించారు అంబేద్కర్ ఏ వ్యవస్థ తప్పు చేసినా మరో వ్యవస్థ దాన్ని సరిదిద్దే ఏర్పాటు చేశారు ఏ వర్గాన్ని పాలకులు నిర్లక్ష్యం చేసే అవకాశం లేకుండా చేశారు ప్రాధమిక హక్కులతో పాటు ప్రభుత్వాలకు మార్గ నిర్దేశం చేసే ఆదేశిక సూత్రాలను ఇచ్చారు ప్రజాస్వామ్యంలో కోటీశ్వరుల కైనా రోజు వారి కూలి అయిన ఒక ఓటుకు ఒకటే విలువ. దేశంలో మత ,కుల, లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛ నిస్తూ దాన్ని రాజ్యాంగబద్ధం చేశారు బాబా సాహెబ్ ఆర్టికల్ 14, 15, 16లలో సమానత్వ హక్కులు కల్పించారు. ఇవే దశాబ్దాలుగా దేశంలో మహిళలు, దళితలు, ఆదివాసులు ,వెనుకబడిన కులాలకు రక్షణ కవచాలుగా ఉన్నాయి.

మహా మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గావించి నాడు. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్ష వ్యక్తునిగా విఖ్యాతుడైననాడు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, బిజెపి ముఖ్య నాయకులు,

బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు యువత పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి





**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి మరువలేనిదని పేర్కొంటూ.. ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ప్రజా చైతన్య బాటను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ప్రారంభించారు.

ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో.. కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు మలీ దు వెంకటేశ్వర్లు, మందడపు మనోహర్, నిరంజన్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ బాధ్యులు లింగాల రవికుమార్, ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మందడపు నాగేశ్వరరావు, కమతం రామకృష్ణ, బోడా వెంకన్న, పాపా నాయక్, గౌస్, యువజన కాంగ్రెస్ నేతలు కాస్తాల క్రాంతి కుమార్, బానోత్ కిరణ్ కుమార్, శ్రీ కళా రెడ్డి, కమతం రామకృష్ణ, మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు, చారి, మాజిద్, భవాని, కాంపాటి వెంకన్న, సీహెచ్.విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, బత్తిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అరుగుజాడల్లో నడవాలి కందుల నాగరాజు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 14 :** సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు సూచించారు.

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎల్ఐసి జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అలాగే భీమ్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో

నూకరాజు ,రమణ , సత్యనారాయణ , గండేటి కృష్ణ , గండేటి జనార్దన్ , వెంకటేష్ , సరళ ప్రసాద్ , పినిపిల్లి కనకరాజు ,కంచుమూర్తి ఈశ్వరావు , పినిపిల్లి రాజు , పినిపిల్లి కనకరాజు , ఐనడా త్రినాద్ , రాంబాబు , రామకృష్ణ , కుమారి ,బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన రెవెన్యూ ఉద్యోగి ని అభినందించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం: రెవెన్యూ శాఖకు చెందిన పీట్ల గురు దీపక్ రాజ్ అనే ఉద్యోగి ( ఖమ్మం ఎంపీ పేషీ) అంతర్ జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటి బంగారు పతకం గెలుచుకున్నారు. తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన అంతర్ జిల్లా స్థాయి పోటీల్లో గురు దీపక్.. 94-103 కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ విభాగాల్లో అగ్రభాగంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం గురు దీపక్ ను అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు నగర ప్రముఖులు అభినందించారు.

# స్వయంకృషితో పైకి వచ్చిన నాయకుడు డాక్టర్ బి.అర్ అంబేద్కర్ ఉరికిటి గణేష్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 14** : భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని విశాఖ సౌత్ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ ఆదేశాల మేరకు 29వ వార్డు పరిధిలో వెంకటపతిరాజునగర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 29వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు ఉరికిటి గణేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఉరికిటి గణేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టినా, సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

అనంతరం స్థానిక పెద్దలను సన్మానించి స్థానిక నిరుపేద మహిళలకు తెలుగుదేశం కమిటీ సభ్యులచే చీరలు అందజేసినారు, అలాగే పెంట వీధి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో వార్డు జనరల్ సెక్రటరీ రాయన బంగారు రాజు, బండి అప్పలరాజు, పిల్లల గోపమ్మ, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జయంతి



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 14** : భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ .బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి .ఎం .ఏ . జహీర్ అహ్మద్, ఆంధ్ర, తెలంగాణ రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ ఈ కార్యక్రమానికి విచ్చేసి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. డాక్టర్ మాట్లాడుతూ, మన భారత దేశ భారత రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి, దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించి, కుల నిర్మూలనకై ఎంతగానో కృషి చేశారు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉమాదేవి, సుజాత, కనకమహాలక్ష్మి మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ పిఆర్ఓ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ప్రవేట్ హాస్పిటల్ అంబేద్కర్ పిఆర్ఓ సేవా సంఘ ఆధ్వర్యంలో ఆర్థిక వేత్త , రాజనీతిజ్ఞుడు , భారత రాజ్యాంగ రూపకర్త , ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఐఎంఏ అధ్యక్షులు కంభంపాటి నారాయణ , జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు , డాక్టర్ లు రణదేవ్ , రవికుమార్ , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు . అనంతరం కేక్ కట్ చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు . ఈ ర్యాలీ మామలే గూడెం కార్యాలయం నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు . హాస్పిటల్ లో రోగులకు మజ్జిగ ప్యాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి బాలరాజు , జిల్లా అధ్యక్షుడు కాకర్లమూడి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు కళ్యాణ్ , గౌరవ సలహాదారులు వై వి రత్నం , సాగరు , శ్రీను , నాగరాజు , మంగపతి , మాజీ అధ్యక్షులు వెల్తూరి వెంకట్ , ప్రధాన కార్యదర్శి రెంటాల శివ , శశి , స్టాలిన్ , సాదిక్ , గుమ్మడి వీరభద్రం , వీర కుమారు , రవి , మరియు యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
- నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు
- విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్దతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

## మహా న్యూస్ కెమెరామెన్ పాషా తండ్రికి టి డబ్ల్యూ జె ఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వాసాగర్ ల పరామర్శ..

**ఆరోగ్య సేవల సమాచారాన్ని అడిగి తెలుసుకున్న టి డబ్ల్యూ జె ఎఫ్ నేతల బృందం.**



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టుల సంక్షేమంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యుల స్థితిగతులు, ఆరోగ్య క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకుంటూ ఉభయకుశలోపరి అన్నట్లుగా ఫెడరేషన్ ముందుకు సాగుతోంది.. కేవలం క్షేమ సమాచారాలతోనే కాకుండా వారికి వారి ఆర్థిక స్థితిగతులు, ఆరోగ్యపరమైన మెరుగైన సేవల అంశాలలో కూడా అప్పటికప్పుడు ప్రభుత్వ ప్రైవేటు వైద్యుల చేత నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఫోన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రక్రియ కూడా కొనసాగుతుంది సోమవారం ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మహా న్యూస్ ఛానల్ కెమెరామెన్ పాషా తండ్రి సర్జరీ చేయించుకుని ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు.. సమాచారం అందుకున్న ఫెడరేషన్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ లు అక్కడికి చేరుకొని మేమున్నాం... మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... వైద్య సేవల అంశంలో కానీ.. ఆర్థిక పరమైన, ఇతర అంశాలలో కానీ దిగులు చెందవద్దని పాషా తండ్రికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.. ప్రస్తుతం పొందుతున్న వైద్య చికిత్సకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అవసరం ఉందని భావిస్తే తమకు సమాచారం ఇవ్వాలని వైద్య సేవలు అంశంలో నిర్లక్ష్యం చేయవద్దని వారు సూచించారు... వైద్య సేవల అంశంలో తమకు తప్పనిసరి అయితే సంప్రదిస్తామని కెమెరామెన్ పాషా పేర్కొన్నారు.. తన తండ్రి యోగక్షేమాలు తెలుసుకునేందుకు ఫెడరేషన్ నేతలు రావడం మాలో ఆత్మస్థైర్యాన్ని పెంచిందని అన్నారు. ఫెడరేషన్ నేతలు తమ వద్దకు రాకముందు ట్రీట్మెంట్ అంశంలో కాస్త ఆందోళనలో ఉన్నామని, ఫెడరేషన్ నేతలు పరామర్శ అనంతరం తనకు, తన తండ్రికి ఎంతో మనో ధైర్యాన్ని నింపిందని వారన్నారు. ఈరెండు రోజుల్లో డిస్చార్జ్ అవుతామని, మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం కావాల్సి వస్తే ఫెడరేషన్ నేతలను సంప్రదిస్తామని పాషా తెలిపారు.. పరామర్శించిన వారిలో ఫెడరేషన్ నేతలు ఎస్ కే జానీ పాషా, సాగర్, కెమెరామెన్లు అర్షద్, ఫయాజ్ తదితరులున్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం టి డబ్ల్యూ జె ఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ ల పిలుపు..

**సి కె న్యూస్ ప్రతినిధి:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టి డబ్ల్యూ జె ఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్ చౌదరి, సి వి ఆర్ శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సోమవారం సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న మహనీయుని జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు.. 1891లో మధ్యప్రదేశ్లోని మోవ్లో ప్రాంతంలో జన్మించిన డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి. ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి చైర్మన్ గా ఉన్నారని వారు గుర్తు చేశారు.తన జీవితకాలంలో, అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని వారు ఆయన సేవలను కొనియాడారు. 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసన సభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని అన్నారు. అంబేద్కర్ జయంతిని అనేక భారతీయ రాష్ట్రాల్లో ప్రభుత్వ సెలవుదినంగా పాటిస్తారనీ, ర్యాలీలు,, సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా జరుగుతాయని వారన్నారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా నేతలు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ పాషా, కెవి, సాగర్, దిశా మూర్తి, అంజాద్, కెమెరామెన్లు అర్షద్, జాకీర్ , ఫయాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

**వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనేఉపసంహరించుకోవాలి టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి**

...

వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం , ఎండోమెంట్ , గురు ప్రబంధం కమిటీ , క్రైస్తవ మిషనరీలు , టీటీడీ , కాశీ బోర్డులకు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని ఇది అశాస్త్రియం అని విమర్శించారు.

దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో పెద్ద తప్పిదం చేసిందని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజంకు , దేశ రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్టవి రుద్దమని ఆయన విమర్శించారు.. ఇది ఆర్టికల్ 14 , 25 26 29 కు వ్యతిరేకం అని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.




## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

- అంబేడ్కరు నివాళులర్పించిన సిపిఐ నేతలు



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం అర్బన్:** బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో లోని డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి డా? బిఆర్ అంబేద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని అంబేద్కర్ చాటి చెప్పారన్నారు. ఓటు హక్కు, రిజర్వేషన్లకు ఆధ్యుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. అట్టడుగు వర్గాలను భాగస్వామ్యం చేసి రాజ్యాంగాన్ని దేశానికి అందించారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు మనం స్వేచ్చను అనుభవిస్తున్నామన్నారు. నేటి పాలకులు రాజ్యాంగబద్ధంగా - పాలన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి -రమేష్, ఎస్కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, గాదె లక్ష్మి నారాయణ, మేకల శ్రీనివాసరావు, తాటి -నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, బోడా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బత్తిన నవీన్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 14 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం 31 వ వార్డు గొల్లలపాలెం నందు శెట్టిబలిజ సంఘం వారి ఆధ్వర్యంలో కోదండ రాముని ఆలయం నందు మహా అన్న సమారాధన కార్యక్రమం లో వార్డ్ నాయకులు బత్తిన నవీన్ కుమార్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రాముని ఆలయం కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**సి కె న్యూస్ ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ సీఐ పీ నాగయ్య , ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారులు బి వీరన్న నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య ఉపేంద్ర బాయి , బి. జ్యోతి, ఉపాధ్యక్షులు కే. స్పందన, విజయ లు మాట్లాడారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి , వర్ధంతి కార్యక్రమాల ద్వారా చిటపటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదని అన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి విషమ పరిస్థితి ఏర్పడిందని , రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భవిష్యత్ తరాలకు కూడా అందాలంటే మన రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం దేశంలో వర్ధిల్లే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల ,ఝాన్సీ ,దుర్గాభవాని ,పీ .లక్ష్మి ,కవిత ,లలిత, శ్రీదేవి, కే .లక్ష్మీ ,అమృత ,సంధ్య ,నాగలక్ష్మి, రమణి ,జ్యోతి ,స్వాతి ,సుశీల ,లక్ష్మీబాయి ,రారా దేవి ,అన్నమ్మ ,విజయ భాయి ,చంద్రావతి ,రవీందర్ ,వీరన్న ,నాగేశ్వరరావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## డా. బీఆర్. అంబేద్కర్ ఆచరణలు, ఆలోచనలు, ఆశయాలను మనందరం ఆచరణలోకి తేవాలి..

- నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి
- ఘనంగా డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్– 14:** డా. బీఆర్. అంబెద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడమే కాదు, వారి ఆలోచనలు, ఆచరణలు, ఆశయాలను మనం కొంత ఆచరణలోకి తేవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగిన డా. బీఆర్. అంబెద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద, అతిగొప్ప రాజ్యాంగాన్ని డా. బీఆర్. అంబెద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం, అన్ని సాధించవచ్చని అంబెద్కర్ చాటిచెప్పారన్నారు.

డా. బీఆర్. అంబెద్కర్ ఆలోచనలు, జీవిత విశేషాలపై రీసెర్చ్ జరుగుతుందని, ఇది ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. యువత అంబెద్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయాలని ఆయన అన్నారు.

సమాజంలో అనేక మార్పులు, పరిణామాలన్నింటికి సమాధానం డా. బీఆర్. అంబెద్కర్ ఆలోచన విధానమే ఇస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ల ద్వారా, విద్య, ఉద్యోగపరంగా కల్పించిన అవకాశాలు భారత దేశాన్ని ఉన్నతంగా నిలిపాయన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి మార్గదర్శనం అయిందని ఎమ్మెల్సీ తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, తరతరాలు గుర్తుపెట్టుకోవాల్సిన మహెూన్నత వ్యక్తిత్వం కల వ్యక్తి డా. బీఆర్. అంబెద్కర్ అన్నారు.

అంబెద్కర్ ను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ కు రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అని తెలిపారు. సమాజంలో అట్టడుగు వర్గాలను భాగస్వామ్యం చేసి, రాజ్యాంగ రచన చేశారన్నారు. వారి కృషి ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని చైర్మన్ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో కఠిన పరిస్థితులకు ఎదురొడ్డి మహెూన్నతంగా ఎదిగిన వారు డా. బీఆర్. అంబెద్కర్ అని అన్నారు. ఆ రోజుల్లో ఉన్న అంటరానితనం, వివక్షలకు ఎదురీది, ఉన్నత చదువులు చదివారని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశ రాజ్యాంగ రచన చేశారని ఆయన తెలిపారు.

డా. బిఆర్. అంబెద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను, ఆలోచనలు మార్గదర్శకం చేసుకోవాలని అన్నారు. డా. బీఆర్. అంబెద్కర్ భవన్ ఆధునికీకరణ కు తన వంతు కృషి చేస్తానన్నారు.

డా. బీఆర్. అంబెద్కర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ మాహా నేత అంబేద్కర్ జయంతి వేడుక, ఘనంగా పొలంపల్లి లో

**ఏప్రిల్ 14 ( సీ కే న్యూస్)**




**చేగుంట:** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో రాజ్యాంగ రచయిత మహానేత, డాక్టర్ అంబేద్కర్, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అంబేద్కర్ యూత్ సభ్యులు వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ, మానవత్వం, న్యాయం సత్యం విలువలతో ముందుకు సాగుదాం, అని వారు పిలుపునిచ్చారు, జై భీమ్ జై జై భీమ్, ఈ కార్యక్రమంలో, అంబేద్కర్ యూత్,ఉపా అధ్యక్షులు, కొండి మహేష్, కొండి సాయి, టప్ప భానుచందర్, మధు, యాట చంద్రం, సత్య గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, గరిగే గణేష్, శ్రీను, వెంకట్, బిక్షపతి, యాదయ్య, సత్తయ్య, భువన్ చరణ్ తేజ్, లక్కీ, కమలహాసన్, నాని, పాల్గొన్నారు

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్**

**ఈర్లపూడిలో డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలతో నివాళులర్పించిన మంత్రి**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -14:** అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య – ఉద్యమించు – సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు..

- నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్.. అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -14:** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు.

అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు.

డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు.

డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు.

అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు..

**నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్.. అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి**

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -14**

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు.

అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు.




డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు.

అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.

- రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం.
- బడుగుల ఆశాజ్యోతి..మానవ హక్కుల దిక్సూచి అంబెద్కర్.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 134వ జయంతి.
- జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 14,**కొత్తగూడెం : దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబెద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబెద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబెద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబెద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్న కుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై మనువాదుల దాడిని ప్రతిఘటించడమే అంబేద్కర్ ఇచ్చే నివాళి.

సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న మనువాద భావజాల ప్రతినిధి అయిన కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రతిఘటించి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక హక్కులను రక్షించుకోవటమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. సివిల్ సప్లై జిసిసి హమాలి యూనియన్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో ఆయన మాట్లాడారు అంబేద్కర్ జీవిత కాలం అంతా కుల అసమానతల పైన అంటరానితనం పైన పోరాటం చేశారని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో కులతత్వం, కుల అసమానతలు మరింత పెరుగుతున్నాయని కొత్త రూపాల్లో కులం, మతం పేరిట అనిచివేతలు సాగుతున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రభుత్వ రంగం బలంగా ఉండాలని సామాజిక న్యాయం ప్రభుత్వ రంగం తోటే సాధ్యమని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు. పరిశ్రమలు, భూములు, గనులు ,ఖనిజాలు ప్రకృతి వనరులు ప్రభుత్వం చేతిలో ఉండి సమాజ ప్రగతికి తోడ్పడాలని అంబేద్కర్ భావించారని అందుకు విరుద్ధంగానే కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టి లాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగం బలహీన పడిపోవటం మూలాన రిజర్వేషన్లకి పెను ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలన్న సామాజిక న్యాయం సాధించబడాలన్న ప్రైవేటీకరణ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఇతర ప్రజానీకంతో కలిసి సంఘటితమైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని తద్వారా మాత్రమే రాజ్యాంగం కల్పించబడిన హక్కులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కుల్ని కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని పేర్కొన్నారు. కార్మిక హక్కులపై దాడి రాజ్యాంగం పై జరుగుతున్న దాడిలో భాగమేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి పేర్కొన్నారు నాలుగు లేబర్ కోట్లను తీసుకురావడం ద్వారా దోపిడీని తీవ్రతరం చేయడం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కూడా పెట్టండి కేంద్ర ప్రభుత్వ విధానంగా కొనసాగుతుందని పేర్కొన్నారు మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం స్థానంలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అందుకోసమే రాజ్యాంగబద్ధమైన సంస్థలన్నీటిని నిర్వీర్యం చేస్తున్న పేర్కొన్నారు రాజ్యాంగం పరిరక్షణ కోసం మనువాద భావజాలంపై రాజ్యాంగాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడాలి పిలుపునిచ్చారు. జిజిసి హమాలి యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, ప్రసాద్, లోకేస్, ముత్తయ్య, శేషు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘనమైన నివాళులర్పించిన దళిత జర్నలిస్టు ఫోరం.

**అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి నివాళులర్పించిన దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 14,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏప్రిల్ 14 సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన దళిత జర్నలిస్టు ఫోరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు.అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు.



పడమటి మమత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని,

టేకుల సోమారం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి %దీ=ూ% పార్టీ జిల్లా నాయకులు పనుమటి మమత నరేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...

మీడియాతో మాట్లాడుతూ,

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని.

అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమములో తాజా మాజీ %ఙీుజ% చేగూరి భారతమ్మ గోపాల్,బిఆర్ఎస్ పార్టీ

గ్రామ అధ్యక్షులు చేగూరి జంగయ్య, రాజమల్లు, చేగూరి నర్సింహ, పల్లె శ్రీశైలం ,చేగూరి నరేష్, చేగూరి యెల్లాస్వామి , బొల్లెపల్లి స్వామి, బొల్లారం జాంగీర్, చేగూరి యాదయ్య, చేగూరి పెంటయ్య, చేగూరి జాంగీర్,కలుకూరి నరసింహ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు..

# సంఘం గ్రామంలో ఘనంగా 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సమక్షంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ని సంఘం గ్రామంలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవా లలో, భాగంగా జిల్లా బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సమక్షంలో,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించినారు,ఈ జయంతి ఉత్సవాలలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు గంగాపురం భాస్కర్ గౌడ్ మరియు 221 వ బూతు బిజెపికార్యకర్త పల్లెర్ల రామకృష్ణ, 222 వ బూతు బిజెపి కార్యకర్త గంగాపురం లాలి గౌస్, 223వ బూతు బిజెపి కార్యకర్త ఉండాలి గంగయ్య, బూతు నెంబర్ 224 చెక్క ఇస్తారు ముదిరాజ్., వార్డు నెంబరు సంతోష్ జంగయ్య గౌడ్, జి సైదులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష.



**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

**కొత్వాల నాయకత్వంలో అంబేద్కర్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)ఏప్రిల్ 14,**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ%శీ% వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్,కొత్తపల్లి సోమయ్య, కత్తి శ్రీను, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు,ఎస్కే చాంద్ పాషా, కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, పులి సత్యనారాయణ,బండి అంబేద్కర్, సందు ప్రభాకర్, కాపా శ్రీను, ఎస్.కె భాష, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్,మల్లికార్జున్,ప్రదీప్, ఆర్ శ్రీను, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి బట్టు దేవీలాల్ నాయక్, దర్మసోత్ ఉపేందర్, బట్టు వీరు నాయక్,మస్నా శ్రీనివాసరావు, ఎస్.కె షఫీ, బండి నాగరాజు, నందిగామ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు.

గ్రామ అభివృద్ధి ప్రదాత చేగూరి మల్లేశం సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 14.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు గ్రామ అభివృద్ధి ప్రదాత చేగురి మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.

చేగురి మల్లేశం మరియు గ్రామ పెద్దలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచి చేగూరి బిక్షపతి మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ గోపాల్ భారతమ్మ మరియు ఎమ్మార్పీఎస్ యువకులు జై భీమ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 34వ జయంతి వేడుకలు.

అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 14,**భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయ వాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరాని తనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారత దేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,లాల్ బాబు మరియు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.